క్లుప్తంగా

మండల అధ్యక్షుడిగా సూర్యనారాయణ

ములుగు: కాంగ్రెస్ పార్టీ వెంకటాపురం(ఎం) మండల అధ్యక్షుడిగా చేన్నోజు సూర్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ మేరకు ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రామ్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, సహకార సంఘం అధ్యక్షుడు సత్తిరెడ్డి, సమ్మిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి గౌడ్, అధికార ప్రతినిధి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



ములుగు రూరల్: గోవిందరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలగుడు వెంకటకృష్ణ, ఉపాధ్యక్షుడిగా మందడి ఉత్తరయ్య, గాందర్ల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా తేళ్ల హరిప్రసాద్, కార్య నిర్వహణ కార్యదర్శిగా ముంద్రాతి ప్రవీణ్, కోశాధికారిగా మాచినేని రాజారావు, ప్రచార కార్యదర్శిగా గోపిదాసు ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులుగా మంగ నరిసింహ, కాము రారెడ్డి, కవిందర్, రామారావులను ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాంనాయక్, పన్నాల ఎల్లారెడ్డి, సుధాకర్, వెంకన్న, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి



కన్నాయిగూడెం: మండలంలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ అన్నారు. మండలంలోని రైతు వేదికలో మండల ఆకాంక్షత్మక స్థాయి సమావేశం ఎంపీడీఓ ఫణీచంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్, న్యూట్రీషన్, అగ్రికల్చర్, సోషల్ డెవలప్‌మెంట్, శానిటేషన్, విద్య, తాగునీరు పలు పనులపై చర్చించారు. లక్ష్మీపురం, తుపాకులగూడెం, కన్నాయిగూడెం, గుర్రేవుల గ్రామాలు ఆకాంక్షత్మక బ్లాక్‌లో చేర్చడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు. మండలంలో కావల్సిన మౌలిక వసతులను, గుర్తించి నివేదికను నీతి అయోగ్‌కు పంపనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉమామహేశ్వరి, సూర్యనారాయణ, ప్రభాకర్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు



ఏటూరునాగారం: బుట్టాయిగూడెం బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కుమ్మరి పెద్దోని వెంకటయ్యకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి వచ్చి తిరిగి వెళ్తుండగా ద్విచక్రవాహనం మండలంలోని రొయ్యూర్ వద్ద అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో కాళ్లు, చేతులకు గాయాలు కావడంతో గ్రామస్తులు హుటాహుటిన 108లో సామాజిక ఆస్పత్రికి తరలించారు.

ఏటూరునాగారం: బొడ్రాయి వద్ద అన్నదానానికి హాజరైన భక్తులు



ఏటూరునాగారం: గణేశ్ యూత్ ఆధ్వర్యంలో..



వెంకటాపురం(ఎం): బంజారా కాలనీలో..



గణపతి మండపాల వద్ద అన్నదానం

ఏటూరునాగారం: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని గణేశ్‌నగర్ కాలనీలో ఆదివారం గణేశ్‌యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వియకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభ్యులు చామర్తి కిషోర్, యాలం ఉషా కిరణ్, మనోజ్, ప్రశాంత్, మురళి, వెంకట్‌నారాయణ, కందకట్ల శ్రీను, గుండెల శ్రీను, సాయి, పృధ్వీ, ప్రసాద్, అప్పాని శ్రీను, నాగరాజు, బండి శ్రీనివాస్, చిన్నికృష్ణ, వెంకట్‌స్వామి, పర్వతాల సతీష్, రాజేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వద్ద..

మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కత్తెర శ్రీను, భెతి భాస్కర్, పాపాని రాజేష్, జుపాక రాజేష్, జయంత్, రవి, ప్రవీణ్, మనోహర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని గ్రామ గ్రామాన వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక మండపాల్లో కొలువుదీరిన ఆదిదేవుడు విఘ్నేశ్వరస్వామికి ఉత్సవ కమిటీల నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం మల్లూరు, మంగపేట, కమలాపురం, నర్సింహాసాగర్ తదితర గ్రామాల్లో వినాయక మండపాల వద్ద వరసిద్ధి వినాయకస్వామి విగ్రహ ప్రతిమలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రామప్పలో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

గణపతి మండపాల వద్ద అన్నదానం కార్యక్రమాలు

వెంకటాపురం(ఎం): మండలంలోని పలు గ్రామాల్లో గణపతి మండలాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ వద్ద కొంపెల్లి లక్ష్మి, ప్రమోద్‌రెడ్డి దంపతులు, బంజారా కాలనీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు అజ్మీరా కృష్ణవేణి నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మండల విజయ్‌కుమార్‌రెడ్డి, కారుపోతుల యాదగిరి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అలాగే బొడ్రాయి గణపతి మండపం వద్ద రాచర్ల హనుమంతు ఆధ్వర్యంలో, పాలంపేటలోని రామప్ప దేవాలయం వద్ద సర్పంచ్ డోలి రజిత, ఉత్సవ కమిటీ చైర్మన్ కొంక జనార్దన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మల్క రమేష్ ఆధ్వర్యంలో, బాపూజీ యూత్ ఆధ్వర్యంలో శెట్టి రజినికర్, శ్రీధర్, అనుముల కృష్ణ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.



మల్లూరులో కూరగాయల అలంకరణలో విఘ్నేశ్వరస్వామి



నర్సింహాసాగర్‌లో సిద్ధి వినాయకుడికి పూజలు

వాహనాల తనిఖీ



వాజేడు: తనిఖీలు చేస్తున్న పోలీసులు

వాజేడు: మండల పరిధిలో ధర్మవరం వద్ద రహదారిపై పేరూరు ఎస్సై రమేష్ సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. అటుగా వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేసి అందులోని బ్యాగులను పరిశీలించారు.

వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర గ్రామ శివారుల్లో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. రాహదారిపై వచ్చి వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనికీల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

గృహలక్ష్మి పథకానికి అర్హులెవరు?

మంగపేట: ప్రభుత్వం అమలులోకి తెచ్చిన గృహలక్ష్మి పథకానికి అర్హులు ఎవరని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భగవాన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకానికి అర్హులు ఇళ్లు లేని నిరుపేద ప్రజలా లేక బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలా అన్నారు. మండలంలో గృహలక్ష్మి పథకం అమలులో అధికార పార్టీ నాయకులు హడావుడి చేస్తున్నారని, వారి రాజకీయ పలుకుబడి ఉపయోగించి వారి పార్టీకి చెందినవారు, ఇళ్లు ఉన్నవారిని లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. గృహలక్ష్మి పథకం ద్వారా వచ్చిన ఇళ్లను పార్టీలకు అతీతంగా అర్హులైన అబ్ధిదారులకు మంజూరు చేయాలని అధికారులను కోరారు.

గులాబీ జెండా ఎగరడం ఖాయం



ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న బడే నాగజ్యోతి

మంగపేట/ఎస్ఎస్ తాడ్వాయి: వచ్చే ఎన్నికల్లో ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి ధీమా వ్యక్తం చేశారు. మంగపేట మండలంలోని కమలాపురంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, ఎస్ఎస్ తాడ్వాయిలో పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిలుగా వారు హాజరై మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయని ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఉందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని కేవలం బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. ఎంతో మంది ప్రజలకు నియోజకవర్గంలో పోడు భూములకు సైతం పట్టాలు అందాయన్నారు. కమలాపురంలోని సమావేశంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, మంగపేట మండల ఇంచార్జి తుమ్మ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూరు దేవస్థానం రెనోవేషన్ కమిటీ చేర్మన్ కూతుల కంటి ముకుందం, జిల్లా రైతుబంధు సభ్యులు పచ్చా శేషగిరిరావు, మండల, జిల్లా నాయకులు కుర్బాన్‌అలీ, గోష్కుల లక్ష్మి, పార్వతి, చిలకమర్రి రాజేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, చిట్టిమల్ల సమ్మయ్య, తిరుపతి, ఎస్ఎస్ తాడ్వాయిలో ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, సర్పంచులు గడ్డం అరుణ, నాగేశ్వర్‌రావు, చిడం బాబురావు, శ్రీధర్, నాయకులు సిద్దబోయిన వసంతరావు, బందారి చంద్రయ్య, ఇంద్రరెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యం

ములుగు రూరల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఆదివారం మండలంలోని బరిగలానిపల్లిలో యువత, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అధికార పార్టీతో నిత్యం పోరాటం చేస్తున్నానని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని కార్యకర్తలు ధీమాగా ఉండాలని అన్నారు. కరోనా, వరదల సమయంలో నియోజకవర్గంలోని ప్రజలకు అనునిత్యం అండగా ఉండి సమస్యల్లో పాలుపంచుకున్నానని అన్నారు. అధికార పార్టీ నాయకులు ఓట్ల కోసం నాటకాలు అడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లు, ఇందిర జలప్రభ, పంట రుణాలు, రుణమాఫీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, జిల్లా అధికార ప్రతినిధి మునినపల్లి కుమార్‌గౌడ్, సమ్మిరెడ్డి, తిరుపతి, కొమురయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, రాజమౌళి, రవి, వెంకట్, రవింద్రాచారి, లక్ష్మణ్, శ్రవణ్ పాల్గొన్నారు.



ములుగు రూరల్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు: ములుగు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ టీపీ నాయకుడు లెక్కల మహేందర్‌రెడ్డి ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాద శ్యామ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి అశోక్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జంగిలి రవి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం..

మంగపేట: తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తూ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మండల ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు జయరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెంకన్న హాజరై మాట్లాడారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామ గ్రామాల్లో గడప గడపకు తెలియచేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. జిల్లా నాయకులు యానయ్య, వెంకట్‌రెడ్డి, భగవాన్ రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నరేష్, నర్సింహారావు, వెంకన్న, సమ్మయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

దోమతెరల పంపిణీ



దోమ తెరలను అందిస్తున్న సీఐ రాజు, లయన్స్ క్లబ్ నిర్వాహకులు

ఏటూరునాగారం: మండలంలోని ఆయా గ్రామాల్లో నివసిస్తున్న గొత్తికోయలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండడానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దోమతెరలను పంపిణీ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గొత్తికోయలకు దోమతెరలను సీఐ రాజు, ఎస్సై కృష్ణప్రసాద్, లయన్స్ క్లబ్ వారు అందజేశారు. రాయబంధం, చింతలపాడు, సంగ్రగూడెం, కొమరం భీమ్‌నగర్‌లలో నివసిస్తున్న గొత్తికోయలు విష జ్వరాల భారిన పడుతున్నారని తెలుసుకున్న సీఐ రాజు వారికి రక్షణ కల్పించాలని నిర్ణయించుకున్నారు. దాంతో హైదారాబాద్, సికింద్రాబాద్, వరంగల్ నగరాలకు చెందిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు సమాచారాన్ని అందించారు. వెంటనే స్పందించిన వారు గొత్తికోయ ప్రాంతాల్లోకి వెళ్లి అక్కడ దోమతెరలను అందించారు. వివేకానందపురం లయన్స్ క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు, వరంగల్‌కు చెందిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శరత్ బాబులు మాట్లాడుతూ.. అత్యంత వెనుకబడిన ఆదివాసీలు విష జ్వరాల భారిన పడకుండా దోమ తెరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు వద్దిరాజు, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



వాజేడు: బొగత వద్ద చెత్తాచెదారం ఏరుతున్న సర్పంచ్



వాజేడు: మొరుమూరులో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న గ్రామస్తులు

వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామ పంచాయతీలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహించారు. గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది చెత్తను ఎత్తడంతో పాటు పిచ్చి చెట్లను తొలగించారు. ప్రతినిత్యం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు పంచాయతీ సిబ్బంది సూచించారు. మండల పరిధిలోని బొగత జలపాతం వద్ద చీకుపల్లి సర్పంచ్ కోరం సమ్మక్క ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమన్ని నిర్వహించారు. బొగత పరిసరాల్లో ఉన్న చెత్త, ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు. బొగతకు వచ్చే పర్యాటకులు చెత్తను ఇష్టానుసారంగా పడవేయకుండా డస్ట్ బిన్‌లో వేయాలని సూచించారు.

'ఆదివాసీలను విస్మరించిన ప్రభుత్వం'

వెంకటాపురం(కె): ఆదివాసీలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని ఆదివాసీ సీనియర్ నాయకుడు పూనెం సాయి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో ఆదివాసీల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల స్వయం పాలన కోసం అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫేస్టోలో పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆదివాసీలకు స్వయం పాలన ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. నాయకులు కంతి వెంకటకృష్ణ, సూర్యం, మోహన్, నాగేశ్వరావు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పూనెం సాయి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



ములుగు రూరల్: చెవిలో పువ్వులతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



ఎస్ఎస్‌తాడ్వాయి: ఆర్చ్ వద్ద పూజలు చేస్తున్న అంగన్‌వాడీలు

ములుగు రూరల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు సమ్మెలో భాగంగా 14వ రోజు ఆదివారం చెవిలో పువ్వులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రజేందర్ మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేపడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మరాణి, మోక్షరాణి, భాగ్యలక్ష్మీ, సుమతి, పద్మావతి, కొమురమ్మ, రాజమ్మ, మానస, కల్పన తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్న రీతిలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బోనాలు ఎత్తుకుని డప్పుచప్పులతో జాతీయ రాహదారిపై సమ్మక్క ఆర్చ్ ద్వారం వరకు ర్యాలీగా వెళ్లారు. ఆర్చ్ ద్వారం వద్ద వనదేవతలకు నీళ్లు అరగించి పూజలు చేశారు. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వ పరిష్కరించేలా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మక్క మాట్లాడుతూ.. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జమునారాణి, ఈసం ఆదిలక్ష్మీ, సుజాత, ఇర్ప రజిత, మంజుల, సరిత, రుక్మిణి, నాగమణితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కన్నాయిగూడెం: మండల పరిధిలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో బాధితుడు ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడటంతో ముప్పనపల్లి సహయ నిధి టీమ్ సభ్యులు ఆదివారం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, వెంకటయ్య, సునార్కని మోహన్, మల్లేష్, విజయ్, కిరణ్, రియాజ్, గంగరాజు, మహేష్, కాటమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న సభ్యులు